పత్రికాప్రకటన కాకినాడ, జూలై 20, 2018.

లారీల స్ట్రైక్ సందర్భంగా జిల్లాలో నిత్యావసర సరకుల ధరలు ఎట్టి పరిస్థితిలోను పెంచకూడదని జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున హోల్ సేల్ వర్తకులను ఆదేశించారు.

శుక్రవారం నాడు కలక్టరేట్ కోర్టు హాలులో హోల్ సేల్ వ్యాపారులతో నిత్యవసర ధరలు పెరగకుండ తీసుకోవలసిన చర్యలపై జాయింట్ కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి మల్లిఖార్జున మాట్లాడుతూ లారీలు స్ట్రైక్ చేసినప్పటికి నిత్యవసర సరకుల ధరలు పెంచకూడదన్నారు. పప్పుదినుసులు, కూరగాయలు , ఇతర నిత్యావసరసరకులు ధరలు పెరగకూడదన్నారు. ఉల్లి, టమాట, మిర్చి, బంగళాదుంపలు బయట ప్రాంతాలనుండి తెచ్చుకోవల్సిన అవసరమున్నందున వ్యాపారులు సరకులు నిల్వ చేసి కొరత చూపించకూదని ఆయన చెప్పారు. వ్యాపారులు రవాణాకు ఇబ్బంది అయితే టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసామని, దానికి జిల్లా పౌర సరఫరాల అధికారి లేదా జాయింట్ కలక్టరుకు ఫోన్ చేయాలన్నారు. రైతు బజార్లలో గాని, బయట మార్కెట్లలో ధరలు పెంచి ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని జాయింట్ కలక్టరు హోల్ సేల్ వ్యాపారులకు సూచించారు. నిత్యావరసరసరకులు దాచి ఎక్కువ రేట్లకు అమ్మకూడదని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పి.ప్రసాదరావు, డిఎం ఇ.ఎన్.జయరామ్, మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్లరు కిషోర్, ఎఎస్ఓ పి.సురేష్, హోల్ సేల్ డీలర్స్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)